క్లుప్తంగా

కాజీపేట జంక్షన్‌లో తనిఖీలు



కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. రైల్వే వ్యాగన్ షెడ్ శంకుస్థాపనకు ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి, రైల్వే జీఎం శనివారం వస్తున్న నేపథ్యంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన



హన్మకొండ అర్బన్: నగరంలోని 60 డివిజన్ బ్యాంక్‌కాలనీ లింక్ రోడ్డులో రూ.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్, 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, డివిజన్ల అధ్యక్షులు రామరాజు, కోటి లింగం, ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు హరికృష్ణ, టీచర్స్ కాలనీ ఫేస్ -1 అధ్యక్షుడు రాంరెడ్డి, చైతన్యపురి కాలనీ అధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్ నాయకులు సతీష్, అశోక్, సంపత్‌రెడ్డి, ప్రవీణ్, రాము, ప్రసాద్, దుష్యంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ పశ్చిమ నియోజకవర్గ కమిటీ ఎన్నిక



హన్మకొండ: బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కమిటీని నియమించినట్లు ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు, జిల్లా ఇన్‌చార్జ్ బొల్లంపల్లి సారయ్య తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో నూతన కమిటీని శుక్రవారం ప్రకటించి నియామక పత్రాలు అందించారు. బీఎస్పీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ -1గా ఎం డీ.మినాజ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ -2గా మాలోతు హనుమ విరాజ్‌ను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా బొట్ల నితిన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా జె.రాము, ప్రధాన కార్యదర్శిగా మంజుల మణి, కార్యదర్శిగా పసునాటి నితీష్, కోశాధికారిగా జి.బాబును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు, ఇన్‌చార్జ్ బొల్లంపల్లి సారయ్య వెల్లడించారు.

వీరాంజనేయస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ ఓ సిటీలోని వీరాంజనేయస్వామి, కాశీ విశ్వేశ్వర దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా కంచ సంపత్, సభ్యులుగా ఆవుల రమేష్, గనిపాక అమరావతి, నర్సింగోజు నర్సింహచారి, పద్మ గంగాధర్, ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా అర్చకులు చింతపాటి శశిధర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు గుండేటి నరేందర్ కుమార్, వస్కుల బాబు, దిడ్డి కుమారస్వామి, ఓని స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో పరిశోధకుడు మోర కుమారస్వామికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఇంపాక్ట్ ఆఫ్ జీఎస్టీ ఆన్ స్మాల్ బిజినెస్ ఎంటర్‌ప్రైజెస్ – ఏ స్టడీ ఇన్ ది తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కుమారస్వామికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ కళాశాల ప్రొఫెసర్ వరలక్ష్మి పర్యవేక్షణలో కుమారస్వామి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

సాయిచంద్‌కు నివాళి

హసన్‌పర్తి: తెలంగాణ ఉద్యమకారుడు సాయిచంద్‌కు 65వ డివిజన్ దేవన్నపేటలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు విజయ్, మాజీ సర్పంచ్ చుంచు రవి, స్థానికులు సూరం వాసుదేవ్‌రెడ్డి, సూరం కర్ణాకర్‌రెడ్డి, రణధీర్‌గౌడ్, నవీన్‌గౌడ్, డివిజన్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

రామన్నపేట: పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని తన కొడుకు శివను సిరాజ్‌తో పాటు ఆయన సోదరులు చంపే ప్రయత్నం చేశారంటూ మట్టెవాడ పోలీసులకు కొత్తవాడ తుమ్మలకుంటకు చెందిన పిండి కొమురమ్మ శుక్రవారం ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల, పాఠశాలకు చేయూత

హన్మకొండ అర్బన్: నగరంలోని వడ్డెపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని విజయలక్ష్మి.. కళాశాలలోని ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ కేంద్రానికి రూ.లక్షను విరాళంగా ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన విజయలక్ష్మి శుక్రవారం కళాశాల సందర్శనకు వచ్చి విరాళం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల అల్యూమ్నీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, రామచంద్ర యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ పార్వతి, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు జి.రేణుక, సబిహా, ఫాతిమా, కవిత, రాజశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విజయలక్ష్మిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం



నోటుబుక్స్ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

తండ్రి చదివిన విద్యాసంస్థకు తనయుడి సాయం

రామన్నపేట: తన తండ్రి చదివిన ఏవీవీ పాఠశాలకు చేయూతనివ్వడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మరింత సహాయ సహకారాలు అందిస్తానని ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ దాస్యం అభినవ్ భాస్కర్ తెలిపారు. ఈమేరకు ఏవీవీ విద్యాసంస్థకు రూ.40 వేల విలువగల నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డెపల్లి పాఠశాలను అన్ని రంగాల్లో ముందుంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ డి.విజయలక్ష్మి, డివిజన్ యూత్ అధ్యక్షుడు కట్కూరి నాగరాజు గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు పాడిశెట్టి వాసు, ఫౌండేషన్ బాధ్యులు నక్క వివేక్, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరంగల్-2 డిపో బస్సు, లారీ ఢీ

ఫ్లాష్..ఫ్లాష్

- బస్సుడ్రైవర్‌తో సహా ఓ ప్రయాణికుడి మృతి
- మరో నలభై మందికి గాయాలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన



ఘటనాస్థలంలో బస్సు, లారీ

అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం వద్ద శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వరంగల్–2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనగా ఈ ఘటన చోటు చేసుకుంది. వరంగల్ - 2 డిపోనకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు గుంటూరు వెళ్తోంది. ఈ క్రమంలో మణుగూరు దాటాక అశ్వాపురం మండల కేంద్రానికి సమీపంలోని మంచికంటి నగర్ వద్ద ఎదురుగా వస్తున్న లారీ, బస్సు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో సహా ఓ ప్రయాణికుడు అక్కడికక్కడే మృతి చెందారు. అంతేకాక బస్సులో ప్రయాణిస్తున్న మరో నలభై మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను భద్రాచలం, మణుగూరు, అశ్వాపురం ఆస్పత్రులకు తరలించారు. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కాగా, మృతుల వివరాలు, ఇతర సమాచారం పూర్తిగా తెలియాల్సి ఉంది.

ఎస్సీ వర్గీకరణకు కలిసి పోరాడుదాం



కేయూలో జెండా ఆవిష్కరిస్తున్న భిక్షపతి మాదిగ

కేయూ క్యాంపస్: ఎస్సీ వర్గీకరణకు దృఢ సంకల్పంతో కలిసి పోరాడుదామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాదిగ అధ్యక్షతన వేడుకలు, పార్టీ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ జన్మదిన సంబరాలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి, జిల్లా నాయకులు మంద భాస్కర్‌మాదిగ, కేయూ ఇన్‌చార్జ్ వడ్డెపెల్లి మధు, నాయకులు డాక్టర్ వంగాల సుధాకర్, శ్రీనాథ్, సురేష్, కళ్యాణ్, రాజేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలి

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ – టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. సంఘం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు.

న్యూశాయంపేటలో ఆవిర్భావ వేడుకలు

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం న్యూశాయంపేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం, పార్టీ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్‌మాదిగ, నాయకులు గద్దల సుకుమార్, దినేష్, శంకర్, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను నొక్కితే గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న రమేష్

వరంగల్ చౌరస్తా: ప్రధాని మోదీ ఫాసిస్టు పాలనకు నిదర్శనం అక్రమ అరెస్టులని, ప్రశ్నించే గొంతుకలను నొక్కేందుకు ప్రయత్నిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని పార్టీ కార్యాలయంలోని ఓంకార్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల పక్షాన నినదించే కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘ విద్రోహ శక్తుల్లాగా అరెస్టు చేయడం సరైన చర్య కాదని సూచించారు. అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ముందస్తు అరెస్టులు దారుణం

వరంగల్: ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం, గృహ నిర్బంధాలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన వారందరిని తక్షణమే విడుదల చేయాలని వెంకట్రాములు ఒక ప్రకటనలో సూచించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

న్యూశాయంపేట: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బి.చక్రపాణి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా సీపీఎం నాయకులతో పాటు ఇతర పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఒక ప్రకటనలో ఖండించారు.

అర్హులకు 'దళితబంధు' అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న రామకృష్ణ, తదితరులు

హన్మకొండ అర్బన్: పేదలైన అర్హులందరికీ దళితబంధు పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈఓ వెంకటేశ్వర్లుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తించి పథకం వర్తింపజేయాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక భాస్కర్, 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, డివిజన్ సెక్రటరీ చుంచు సత్యం, డివిజన్ క్యాషియర్ చుంచు సత్యం, సురేష్, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సందెల రాజు, పుట్ట వినోద్ కుమార్, శ్రీపతి మల్లేశం పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

హన్మకొండ: విద్యుత్ సంస్థల్లో రిజర్వేషన్ల అమలును సమీక్షించి, నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ కోరారు. హనుమకొండలో తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం టీఎస్ ఎన్పీడీసీఎల్ శాఖ కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో మెరిట్ కమ్ సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఆ దిశగా యజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. టీఎస్ ఎన్పీడీసీఎల్‌లో పదోన్నతులు లాంగ్ ప్యానల్ ద్వారానే కల్పించాలని కోరారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్పీడీసీఎల్ శాఖ కార్యదర్శి నీలారపు రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మేందర్, ఎన్పీడీసీఎల్ శాఖ కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో నగరంలో అభివృద్ధి



భద్రకాళి బండ్‌పై సెల్ఫీ దిగుతున్న రాకేష్‌రెడ్డి

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పథకాలు, నిధులతో వరంగల్ మహానగరంలో అభివృద్ధి పనులు జరిగాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సెల్ఫీ విత్ మోదీ గవర్నమెంట్ డెవలప్‌మెంట్ అనే వినూత్న కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. కేంద్ర నిధులతో నిర్మించిన అభివృద్ధి పనుల వద్ద సెల్ఫీలు, ఫొటోలు దిగి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎంసీలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, జేఎన్ఎస్‌లో సింథటిక్ ట్రాక్ నిర్మాణం, భద్రకాళి బండ్ నిర్మాణం, స్మార్ట్ సిటీ నిధులతో పలు జంక్షన్ల సుందరీకరణ, వరంగల్ రైల్వే స్టేషన్ సుందరీకరణతో పాటు వసతులు, సౌకర్యాల కల్పన చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందీప్ రెడ్డి, కొమురయ్య, రవీందర్, సతీష్, శివరాం, రమేష్, భాస్కర్, అరవింద్ పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



వరంగల్: బతుకమ్మను ఎత్తుకున్న ఎమ్మెల్యే

వరంగల్: ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కోరారు. 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరు కాగా, బతుకమ్మలతో మహిళలు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్‌నగర్ అభివృద్ధికి ఇప్పటికే రూ.5కోట్లకు పైగా నిధులు వెచ్చించామని, మిగిలిన శ్మశాన వాటిక అభివృద్ధి, కమిటీ హాల్ నిర్మాణం, సీసీ రోడ్లకు మరో రూ.కోటి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటినుంచి ఎన్టీఆర్ నగర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, నాయకులు పాల్గొన్నారు.

శివానందమూర్తి జీవితం అనుసరణీయం



గురువు ఆశీస్సులు తీసుకుంటున్న కిషన్‌రెడ్డి

వరంగల్: ములుగురోడ్డు సమీపంలోని సప్త గురుధామంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గురువు శివానందమూర్తిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శివానందమూర్తి వరంగల్ నగరంలో స్థిర ఆవాసులై (సమాధి) ఉండడం వరంగల్‌కు చాలా శుభసంకేతమని కొనియాడారు. ఆయన జీవితం అసాంతం అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ అరవంత్ మీనన్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, వన్నాల శ్రీరాములు, రావు పద్మ, ట్రస్టు చైర్మన్ త్రిపురనేని గోపిచంద్, సాయినారాయణ, సోమరామయ్య, మాదారపు సదాశివుడు, రాంచందర్, ఆనంద్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమేళనాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూలోని మాదిగ విద్యార్థులు, ఉద్యోగులు, పలువురు ప్రొఫెసర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వోడపెల్లి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ కేయూలో మాదిగ అధ్యాపకులకు పరిపాలన పదవుల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

పదవులు పొందిన ప్రొఫెసర్లకు అభినందనలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పరిపాలన పదవులు పొందిన ప్రొఫెసర్లకు రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ కుర్సా ఆధ్వర్యంలో పలువురు శుక్రవారం అభినందనలు తెలిపారు. సోషల్ సైన్స్ డీన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ మనోహర్, సీడీసీ డీన్ ప్రొఫెసర్ రాంచంద్రం, హాస్టళ్ల డైరెక్టర్ వెంకయ్య, అంబేడ్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుర్సా అధ్యక్షుడు తాళ్లపెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి మిట్టపెల్లి రాంబాబు, పరిశోధక విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి, వితంతు మహిళలకు అవకాశమివ్వాలి

కాశిబుగ్గ: రెండో విడత దళితబంధు పథకంలో ఒంటరి, వితంతు, నిరుపేద దళిత మహిళలకు అవకాశమివ్వాలని కేసీఆర్ ఫ్యాన్స్ యూత్ సొసైటీ వరంగల్ సభ్యులు కోరారు. ఈమేరకు ఓసిటీలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మేకల యాదగిరి, అశోక్, పోలెపాక భాస్కర్, సాయికుమార్, సూర్యకిరణ్, కుమార్, స్వరూప, కళ్యాణి, దివ్య, నాగమణి, విజయ ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

కాజీపేట: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మధులత సూచించారు. కాజీపేటలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఇన్‌వెస్టిట్యూర్ వేడుకలను శుక్రవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ జూలియా ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అనంతరం డాక్టర్ మధులతను పాఠశాల యాజమాన్యం సన్మానించింది.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సన్మానం

హన్మకొండ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి హనుమకొండకు వచ్చిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని వరంగల్ మహానగర పాలక సంస్థ 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్ రెడ్డి దంపతులు శుక్రవారం సన్మానించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మరణించిన హసన్‌పర్తికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జల్లి రమేష్, జిర్ర కొమురయ్య కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం ఓదార్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బాక్సింగ్ కోచ్ సాంబరాజును కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కాంట్రాక్ట్, పార్ట్‌టైం లెక్చరర్ల అరెస్ట్

కేయూ క్యాంపస్: తమను రెగ్యులరైజ్ చేయాలని విన్నవించేందుకు హైదరాబాద్ వెళ్లగా కాకతీయ యూనివర్సిటీతో పలు యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ లెక్చరర్లను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కేయూ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ (కుక్లా) జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు నాగయ్య, చందులాల్, శ్రీధర్‌రావు, సతీష్‌కుమార్, అరూరి సూర్యం, మామిడి లింగయ్య, ఇతర యూనివర్సిటీల బాధ్యులు ఉన్నారు. అలాగే, కేయూ పార్ట్‌టైం లెక్చరర్లను కూడా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కేయూ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దేవోజీ నాయక్, జనరల్ సెక్రటరీ సోల్తి కిరణ్‌గౌడ్, బాధ్యుల కిరణ్‌కుమార్, సుధీర్, పలు యూనివర్సిటీల బాధ్యులు ఉన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్ల అరెస్ట్ సరికాదు

తెలంగాణ యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లందరిని రెగ్యులరైజ్ చేయాలనేది విన్నవించేందుకు వెళ్తే అరెస్ట్ చేయటం సరికాదని కొంతమంది కాంట్రాక్టు లెక్చరర్లు సూచించారు. ఈమేరకు క్యాంపస్‌లోని పరిపాలన భవనం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. అలాగే, కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద కూడా మరికొంత మంది ధర్నా చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్‌డీ.ప్రసాద్, అనిల్ కుమార్, విజయకుమార్, ప్రసన్న, రాణి, స్వప్న, కల్పన, వీణ, రేఖ, భాగ్యలక్ష్మి, దయాకర్, రాజేష్‌రెడ్డి, సంతోష్, రమేష్, లక్ష్మి పాల్గొన్నారు.

సీఎం దయతోనే 'సీకేఎం' ప్రభుత్వ పరం

కాశిబుగ్గ: సీఎం కేసీఆర్ దయతో సీకేఎం కళాశాల ప్రభుత్వపరం అయిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ సీకేఎం కళాశాల ప్రభుత్వ నిర్వహణలోకి తీసుకుంటూ జీఓ విడుదల అయిన సందర్భంగా కళాశాల అధ్యాపకులతో కలిసి ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ సమావేశం నిర్వహించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

కరీమాబాద్: వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గ్రేటర్ పరిధిలోని 40వ డివిజన్ దసరా రోడ్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు, ఉర్సుబండ్ ప్రాంతంలోని ధోబీఘాట్, ఉప్పరకుంటలోని డ్రెయినేజీ పనులను శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, నాయకులు కోరె కృష్ణ, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, పోగుల రాజు, వెలుపుగొండ నరసింహ, పి.రామ్‌కుమార్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కాశిబుగ్గ: 19వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్‌తో కలిసి ఎమ్మెల్యే నరేందర్ శంకుస్థాపనలు చేశారు. గాంధీనగర్‌లోని పోచమ్మ దేవాలయ ఆవరణలో కమ్యూనిటీ హాల్, వివేకానందకాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఉమామహేందర్, సదానందం, చంద్రమౌళి, సత్యం, రవి, రమేష్, చందు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి



కాజీపేట: మాట్లాడుతున్న రామలింగం

హన్మకొండ: కాజీపేట రైల్వే జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు కోరారు. నగరానికి ప్రధానమంత్రి మోదీ వస్తున్న సందర్భంగా ప్రజా వేదిక బహిరంగ లేఖను ఆయన శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, జాతీయ రహదారుల నిర్మాణ భూమిపూజకు వస్తున్న ప్రధానికి స్వాగతం తెలిపారు. కాజీపేట రైల్వే జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని, టూరిజం అభివృద్ధి కోసం దేశంలో శక్తి పీఠాల్లో ఒకటైన భద్రకాళి దేవాలయాన్ని భద్రకాళి కారిడార్‌గా నిర్మించాలని కోరారు.

స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలి

కాజీపేట: పీఎం నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న రైల్వే వ్యాగన్ పరిశ్రమలో స్థానిక యువతకు 80 శాతం రిజర్వేషన్‌ను, అర్హతల ఆధారంగా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం విజ్ఞప్తి చేశారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో అఖిలపక్ష కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ పరిశ్రమ స్థాపన కోసం 45 రోజుల పాటు ధర్నా చేసిన ఫలితంగానే నిరుద్యోగ యువత కల సాకరమవుతోందని అన్నారు. సమావేశంలో మేకల ఉపేందర్, గడ్డం అశోక్, కె.మహేందర బండారి సురేందర్ మాదిగ, మోడెం సదానందం, రావుల నవీన్, కుమారస్వామి, మహేష్, రాజమహేంద్రన్ పాల్గొన్నారు.

మెట్ల బావిని మోదీ సందర్శించాలి

ఖిలా వరంగల్: ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ప్రసిద్ధి చెందిన మెట్ల బావిని సందర్శించాలని ఎంసీపీఐ (యూ) జిల్లా నాయకుడు గోరంటల శరత్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాకతీయుల రాజధాని మధ్య కోట నాలుగు కీర్తితోరణాల నడుమ భూ భూపొరల్లో దాగున్న స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయ శిల్ప కళాసంపద, ఖుష్‌మహల్ ఎదురుగా ఉన్న శృంగారపు బావి సమీపంలోని కాకతీయుల అంతఃపురాన్ని వెలికి తీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆకట్టుకుంటున్న పరిణయ వస్త్ర ప్రదర్శన



వస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న మహిళలు

హన్మకొండ చౌరస్తా: నగరంలోని అశోకా హోటల్‌లో ఏర్పాటు చేసిన పరిణయ వస్త్ర ప్రదర్శన నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకుడు టీవీ రావు తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాల చేనేతకారుల డిజైనర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రదర్శన, అమ్మకాలు.. ఫ్యాషన్ ప్రియులు, మగువలను మంత్రముగ్ధుల్ని చేస్తున్నట్లు వివరించారు. పేరుగాంచిన ఉప్పాడ, కలంకారి, మంగళగిరి, ప్రింట్ చీరలు, సిల్క్ చీరలు, కాటన్, కాశ్మీర్ సిల్క్, బ్లౌజులు, టాప్స్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ మొదలగువని అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 8వ తేదీతో ఈ ప్రదర్శన, అమ్మకాలు ముగియనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జీపీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం



మాట్లాడుతున్న సదానందం

హసన్‌పర్తి: గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ చేపట్టిన సమ్మెకు సీఐటీయూ, ఏఐసీటీయూ, ఐఎఫ్‌టీయూ సంఘాలు మద్దతు ప్రకటించాయి. సమ్మెలో భాగంగా రెండవ రోజు శుక్రవారం హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని ఆయా సంఘాల నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతళ్ల సదానందం మాట్లాడుతూ జీఓ నంబర్ 51ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను ఎంపీఓ నుంచి మినహాయించాలని సూచించారు.